శాంతికపోతాలను ఎగురవేసిన ఎస్పీ

క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్పీ వైభవ్ గైక్వాడ్

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 21 : జిల్లా పోలీస్‌స్పోర్ట్స్‌మీట్ 2025లో భాగంగా జెడ్పి హెచ్‌ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో పోలీస్‌స్పోర్ట్స్‌ను ఎస్పీ వైభవ్ గైక్వాడ్ మంగళవారం ప్రారంభించారు. జిల్లా నుంచి ఆరుటీంలుగా ఏర్పడి అన్నిరకాలా అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్ గేమ్‌లను ఆడారు. కార్యక్రమంలో జిల్లా అదనపుఎస్పీ రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాస్, వెంకటేశ్, సత్యనారాయణతో పాటు జిల్లాలో ఉన్న సీఐలు, ఎస్సైలు, దాదా పూ 200ల మంది పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీస్‌స్పోర్ట్స్ ఏడాదికి ఒకసారి కండక్ట్ చేసుకుం టామని రోజు 24 గంటలు డ్యూటీ చేసి ఉంటాము కావున మానసికి ఉల్లాసం కోసం, శారీరక ధృఢత్వం కోసం గేమ్స్‌ని ఆడడం జరు గుతుందని తెలిపారు.

మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యం

- **ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి**

సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి 21 : మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మండల, పట్టణానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని శివాలయంలో శివస్వాముల అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వాములకు వడ్డించారు. అదేవి ధంగా సీతారామస్వామి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమాల్లో కార్యకర్తలు ఉన్నారు.

బిజినేపల్లిలో..

బిజి నేపల్లి, జనవరి 21 : మండలకేంద్రంలో రైతువేదికలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం గురుకుల పాఠశాలలో స్టడీ కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో రాములు, వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

- **ఎమ్మెల్యే వంశీకృష్ణ**

అచ్చంపేట, జనవరి 21 : సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లా డారు. తాను దివంగత మహేంద్రనాథ్‌ను ఆదర్శంగా తీసుకోని పనిచేస్తున్నానన్నారు. కాని మైనింగ్, అక్రమ ఇసుకవ్యాపారం చేస్తున్నానని ఆరోపణలు చేసిన మాజీఎ మ్మెల్యే గువ్వల బాలరాజు వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు.

సమా వేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మెన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 8,9,10న మెగా సర్జికల్ క్యాంప్

అచ్చంపేట ఏరియా దవాఖానలో వచ్చే నెల 8,9,10 తేదిలలో ఉచిత మెగా సర్జికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఏరియా దవా ఖానకు తనిఖీ చేశారు. ప్రజలకు వైద్యపరంగా మరిన్ని సేవలు విస్తరించేందుకు మెగా సర్జికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంగళవారం నుంచి డాక్టర్ మహేశ్ 9553996060, నర్సింగ్ ఆఫీసర్ పుష్ప 9490097323, ఆంత్రోస్ 9701511335 సంప్రదించి పేర్లు నమోదు చేసు కోహాలని కోరారు.

చేతివాటానికి దేహశుద్ధి

జనం చేతిలో దెబ్బలు తిన్న దొంగ

పెద్దకొత్తపల్లి, జనవరి 21 : మండలంలోని దేవునితిర్మలాపూర్ గ్రామంలో ఓ ఇంట్లో ఎవరు లేని సమయంలో చేతివాటానికి ప్రయత్నించిన దొంగకు గ్రామస్తులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు గ్రామానికి చెందిన కమలమ్మ వ్యవసాయ పనుల నిమిత్తం బయటకు వెళ్లింది. దీంతో ముందు నుంచి నిఘా పెట్టిన దొంగఇంట్లో వెళ్లి 5తులాల బంగారం, వెండి కడి యాలు తస్కరించాడు. కమలమ్మ ఇంటి నుంచి బయటకు వచ్చిన తర్వాత ఇంట్లో నుంచి అలికిడి బయటకు రావడంతో చుట్టు ప్రక్కల ఇండ్ల వారు గమనించి ఇంట్లో వెళ్లి చూడగా దొంగ తారసప డ్డాడు. దీంతో గ్రామస్తులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

సారాబట్టీలపై ఎక్సైజ్ దాడులు..

లింగాలలో బట్టీలను ధ్వంసం చేస్తున్న సిబ్బంది

లింగాల, జనవరి 22 : మండలంలోని శాయిన్ పేట, జీలు గుపల్లి, లింగాల, శ్రీరంగాపూర్ గ్రామాల్లో మంగళవారం సారాబట్టీలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సై జ్ఞాఖ ఎస్సై జనార్దన్ మాట్లాడుతూ.. జిల్లా ఎక్సై జ్ఞాఖ ఆధ్వర్యంలో సారాబ ట్టీలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో 200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 15లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శాయిన్ పేటకు చెందిన ఆంగోత్ లక్ష్మి, శ్రీరంగాపూల్ గ్రామానికి చెందిన చెంచు రాములు, లింగాలకు చెందిన అంబిల క్షమ్మ అనే ముగ్గురు వ్యక్తులపై కేసున మోదు చేసిట్లు తెలిపారు. కార్యక్రమంలోఎన్ ఫోర్స్ మెంట్ సీఐ బాలకృష్ణారెడ్డి, డీటీఎఫ్ సీఐ రాజ్యలక్ష్మి, తెల్కపల్లి, నాగర్‌కర్నూల్ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపానకం ధ్వంసం

కల్వకుర్తి, జనవరి 21 : కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని జేపీనగర్, భగత్‌సింగ్ తండా, రాంనగర్ తండాల్లో మంగళవారం ఎక్సైజ్ టీం, డీటీఎఫ్ మహబూబ్‌నగర్ సంయుక్త ఆధ్వర్యంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించారు. సారాతయారీ, విక్రయకేంద్రాలపై దాడులు నిర్వ హించి 450 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. 14లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని పాత్లావత్ మరోని, పాత్లావత్ పద్మలపై కేసులు నమోదు చేసినట్లు సీఐ వెంక టేశ్ రెడ్డి చెప్పారు. దాడుల్లో డీటీఎఫ్ మహబూబ్‌నగర్ ఎస్సైలు రాజేందర్, పురుషోత్తంరెడ్డి, సిబ్బంది సిరాజ్, నార్యా, రఘు, పరుశాం, కృష్ణవేణి, మహేశ్, ప్రశాంత్, ఎలియా పాల్గొన్నారు.

కల్వకర్తిలో బెల్లంపానకం పారబోస్తున్న దృశ్యం

రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

బల్మూరు, జనవరి 21 : సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను మండల కార్యదర్శి శంకర్‌నాయక్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవి ష్కరించారు. మంగళవారం సంగారెడ్డిలో ఈ నెల 25 నుంచి 28వరకు మహాసభలను నిర్వ హిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో లాల హ్మద్, ఆంజ నేయులు, బాబర్, బాలీశ్వరయ్య, రాజు తదితరులు ఉన్నారు.

సందేహాలుంటే తెలుసుకోవచ్చు

- **కలెక్టర్ బదావత్ సంతోష్**

అచ్చంపేటలో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

అచ్చం పేట టౌన్, జనవరి 21 : ప్రజలకు ఎలాంటి సందేహాలున్నా అధికారులను అడిగి తెలుసు కోహాలని కలెక్టర్ బదావత్‌సంతోష్ అన్నారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే వంశీకృష్ణ సంక్షేమ పథకాల అమలుకై ప్రజల సందేహాలు నివృత్తి చేయడానికి పట్టణంలోని 7వ వార్డులో ఏర్పాటు చేసిన గ్రామసభలో హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ, కలెక్టర్ అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డీపీవో రామ్మో హన్‌రావు, అచ్చంపేట ఆర్డీవో మాధవి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ రమేశ్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

అమలు నిరంతర ప్రక్రియ : కలెక్టర్, ఎమ్మెల్యే

ఉప్పునుంతల, జనవరి 21 : ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా తెలుసుకోవచ్చని కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీపీవో రామ్మో హన్‌రావు, ఆర్డీవో మాధవి, తాసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో మోహన్‌లాల్, పాల్గొన్నారు.

సభలో ప్రశ్నలవర్షం .. సమాధానాలు దాటివేత

తిమ్మాజి పేట, జనవరి 21 : పథకాలపై నిర్వ హించిన గ్రామసభలలో ప్రజలు అధికారులపై ప్రశ్నల వర్షాన్ని కురిపించారు. పలు పథకాలు కొందరికే రావడం,అర్హులు మరికొందరు ఉండటంతో వారు తమకెందుకురాలేదని ప్రశ్నించారు. మొదటి రోజు 8గ్రామాల్లో గ్రామసభలను నిర్వ హించారు. తిమ్మాజి పేట, మరికల్, ఆవంచ, బుద్ధసముద్రం, గొరిట, చేగుంట, కోడుపర్తి, వెంకాయపల్లి సభలను జరిపారు. ఈ సందర్భంగా చేగుంటలో ప్రజలు అధికారులను నిలదీశారు. అయితే దరఖాస్తులు ఇస్తే పరిశీలిస్తామని అధికారులు దాటవేశారు. మంచినీటి సమస్య ఉందని అధికారులు దృష్టి తీసు కొచ్చారు.

సజావుగా జరిగేలా చూడాలి : అదనపు కలెక్టర్

తాడూరు, జనవరి 21 : గ్రామసభలు సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ అమ రేందర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంతోపాటు భలాన్‌పల్లి, ఇంద్రకల్, మేడిపూర్ గ్రామాల్లో మండలస్థాయి అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు కొనసాగాయి. ఈ సందర్భంగా తాడూరులో జరుగుతున్న గ్రామసభను అదనపు కలెక్టర్‌తో పాటు డీపీవో రామ్మోహన్‌రావు ఆక స్మిక తనిఖీ చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిర ణ్మయి, మండల నోడల్ ఆఫీసర్ రామార్జున, ఎంపీడీవో ఆంజ నేయులు, డీటీ మహ్మద్, ఏవో సందీప్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ శివశంకర్, ఎంపీవో బ్రహ్మాచారి పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, జనవరి 21 : సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తాసీల్దార్ రమేశ్‌నాయక్ అన్నారు. మంగళవారం చంద్రబండలో పథకాలపై గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి లక్ష్మణ్, ఏవో శిరీషా ఉన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలి

తాడూరు, జనవరి 21 : అర్హులకు పథకాలు ఇవ్వాలని వ్యవసాయకార్మికసంఘం మండల కన్వీనర్ కాశన్న డిమాండ్ చేశారు. శివాలయంవద్ద గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ కన్వీనర్ వెంకటస్వామి పాల్గొన్నారు.

పథకాల అమలుపై అనుమానాలు

లింగాల, జనవరి 22 : సంక్షేమ పథకాలపై గ్రామసభల్లో ప్రజలు అనుమానాలు వ్యక్తం చేశారు. మంగళవారం పలుగ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అధికారులతో ప్రజలు వాపో యారు.

ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 21 : పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని ఎమ్మెల్యే అన్నారు. గుడిపల్లి, మల్కాపురం, పులిజాలో హాజరై మాట్లా డారు.

అర్హులందరికీ పథకాలు

చార కొండ: జనవరి 21 : సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్, తాసీల్దార్ సునీత ఏవో తనుజరాజు అన్నారు. మర్రిపల్లి, శాంతిగూడెం, గోకారం, చంద్రాయన్‌పల్లి, సారంబండ తండా, కమాల్‌పూర్ గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేశ్, ఆర్ఐలు భరత్ పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

అచ్చం పేట రూరల్, జనవరి 21 : పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ముధుసూదన్‌గౌడ్, పంచాయతీ అధికారి వెంక టేశ్వర్లు అన్నారు. దేవులతండా, ఆంజ నేయతండా కల్పించారు. కార్యక్రమంలో ఏఈ బాలరాజు, డీఈఈ ఆనంద్‌రెడ్డి, పాల్గొన్నారు

చారకొండలో..

చార కొండ: జనవరి 21 : సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్, తాసీల్దార్ సునీత ఏవో తనుజరాజు అన్నారు. మర్రిపల్లి, శాంతిగూడెం, గోకారం, చంద్రాయన్‌పల్లి, సారంబండతండా, కమాల్‌పూర్‌లో పథకాలపై గ్రామసభలు నిర్వహించారు.

కొనసాగుతున్న గ్రామసభలు

ఊర్కొండ, జనవరి 21 : మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామసభలు కొనసాగాయి. రాచాలపల్లి, ఊర్కొండ, ముచ్చర్లపల్లిలో ఎంపీడీవో ఈసం క్రిష్ణయ్య పాల్గొని పథకాలపై ప్రజలకు అవగా హన కల్పించారు.

ఊరూర గ్రామసభలు

అమ్రా బాద్, జనవరి 21 పథకాలపై అవగాహన కోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జగ ఢీశ్వర్, వెంకటయ్యలు తెలిపారు. పదర, ఉడి మిళ్ళ చిట్లంకుంట, ఇప్పలపల్లిలో నిర్వహించారు.

వెల్దండలో..

వెల్దండ, జనవరి 21 : మండలంలోని కొత్ర, బండోన్‌పల్లి, బొల్లంపల్లి, తిమ్మి నోనిపల్లి, పోచమ్మతండా, ఉబ్బలగట్టుతండా, అజిలాపూర్, కుందారంతాండతో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్‌జీ, ఆర్ఐలు శైలజ ఉన్నారు.

కోడేరులో..

కోడేరు, జనవరి 21 : ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలుచేస్తామని ఎంపీడీవో శ్రావ ణికుమార్ పేర్కొన్నారు. పంచాయతీ ఆవర ణలో గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేకఅధికారి సుధాకర్‌సింగ్, తాసీల్దార్ విజ యకుమార్, ఏవోనాగ జ్యోతి పాల్గొన్నారు.

ప్రజల కోసం ప్రజాపాలన

బల్మూరు, జనవరి 21 : ప్రజాసమస్యల పరిష్కారానికే గ్రామసభలను నిర్వహిస్తున్నదని తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో రాఘువులు అన్నారు. మంగళవారం ఆయా గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు.

బిజినేపల్లిలో..

బిజి నేపల్లి, జనవరి 21 : అర్హులైన ప్రతిఒక్కరికి పథకాలు అందుతాయని, ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ అమ రేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటా పూల్‌లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు హాజర య్యారు. కార్యక్రమంలో వడ్డెమాన్, పాలెం, బిజినేపల్లిలో గ్రామసభలు నిర్వహించారు.

ఉప్పునుంతలలో సమస్యలను ఏకరువు పెడుతున్న గ్రామపంచాయతీ కార్మికుడు

తాడూరులో గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్ అమరేందర్

ఆర్టిజన్లను కన్వర్షన్ చేసేవరకు పోరాటం ఆగదు

- **ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి నర్సింహ**

రిలే నిరాహార దీక్ష చేపట్టిన విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ నాయకులు

దోమలపెంట, జనవరి 21 : విద్యుత్‌సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లకు కన్వర్షన్ ఇచ్చి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి నర్సింహా అన్నారు. శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రం సర్కిల్ ఆఫీస్‌లో రెండో రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యుత్‌సంస్థల్లో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతనుబట్టి కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీక్షలో యూసుఫ్, రామయ్య, మేరి, సీతాలక్ష్మి, శంకర్, గౌరీ పాల్గొన్నారు. వారికి సంఘీభావంగా జిల్లా ప్రధానకార్యదర్శి శివ, లక్ష్మయ్య, కిషన్, సుబ్బారెడ్డి, మల్లే శిరెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ తిమ్మన్న, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్, గ్రామ ఉపాధ్యక్షుడు ఎడ్లశేఖర్ తదితరులు ఉన్నారు.

327 యూనియన్ డైరీ ఆవిష్కరణ

దోమలపెంట, జనవరి 21 : దోమల పెంటలో స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్ 327 రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో భూగర్భ జలవిద్యుత్ కేంద్రం చీఫ్‌ఇంజినీర్ రామసు బ్బారెడ్డి చేతులు మీదుగా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఎస్ఈలు ఆదినారాయణ, రవీంద్రకుమార్‌లకు డైరీలను అందజేశారు. కార్యక్రమంలో రీజినల్ కమిటీ అధ్యక్షుడు శీనయ్య, కార్యదర్శి అశోక్, వేంక టేశ్వర్లు, ప్రతాప్‌రెడ్డి, అంజయ్య, యాదయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ప్రజాభవన్‌ను ముట్టడిస్తాం

- **కలెక్టరేట్ ఎదుట ఆశ కార్యకర్తల ధర్నా**

నాగర్‌కర్నూల్, జనవరి 21 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ప్రకటించపోతే ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా స్థానిక హౌజింగ్ బోర్డు నుంచి ప్రధాన రహదారి గుండా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజ నేయులు మాట్లాడుతూ.. అధికారంలోకి రాకముందు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం అంటూ ప్రగల్భాలు పలికి తీరా అధికారం రాగానే ఆశలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కారన్నారు. ఇచ్చినహామీలు అమలు చేయక పోగా ఆశ వర్కర్లపై పోలీస్ నిర్బంధాలు ప్రయోగించి బెదిరిం పులకు పాల్పడుతున్నారన్నారు. హెల్త్‌స్కీంలో భాగంగా గతంలో రూ.50లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చులకు రూ.50వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు ఇస్తామని టార్గెట్ రద్దుచేస్తామని నిర్ధిష్ట మైన హామీలు ఇచ్చారు కానీ ఇవేమి పరిష్కరించకుండా ఆశ కార్యకర్తలకు తక్కువవేతనం ఇస్తూ వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం సమస్యలు పరిష్కరించకుంటే ప్రజాభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలు, సహాయ కార్యదర్శి ఈశ్వర్, రామయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు లక్ష్మణ్, ఆశ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, ఉపాధ్యాయులాలు స్వప్న, శ్రీదేవి, వసుంధర, ఆశ వర్కర్స్ వరలక్ష్మి, కృష్ణవేణి, సువర్ణ, శకుంతల, బాలమణి, శశికళ, శివలీల,జయ, శ్రీలక్ష్మి, షమీం తదితరులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆశ వర్కర్స్

మైనార్టీ గురుకుల ప్రవేశాలకు ఆహ్వానం

అచ్చంపేట టౌన్, జనవరి 21 : అచ్చంపేటలో మైనారిటీ గురుకులం బాలుర పాఠశాలలో 2025-26 గాను 5వతరగతిలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె.యాద గిరి ఓ ప్రకటనలో తెలిపారు. ఇం దులో 30 సీట్లు మైనారిటీలకు, 10 సీట్లు ఇతరులకు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల జనవరి18నుంచి ఫిబ్రవరి 28 వరకు http://cet.cgg. gov.in/tmreis. లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసు కోహాలని అన్నారు. వివరాలకు 9014030136, 73311 70834, 9951430077 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

అచ్చంపేట టౌన్, జనవరి 21 : అచ్చంపేట పట్టణంలో టైలరింగ్ ఓనర్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోపినాథ్, ప్రధాన కార్యదర్శిగా రవి, కోశా ధికారిగా నారాయణ, ఉపాధ్య క్షుడిగా శ్రీనివాసులు, విజయ్, మల్లయ్య తదితరులను ఎన్నుకున్నారు.

మంగనూర్‌ను మండలకేంద్రం చేయాలి

బిజి నేపల్లి, జనవరి 21 : మండలంలోని మంగనూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా మార్చాలని మంగళవారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డికి గ్రామస్తులు వినతి ఇచ్చారు. మండలంలో దాదాపు 35 గ్రామ పంచాయతీలు ఉన్నాయని 65 నుంచి 70వేల మంది ఓటర్లు ఉన్నారన్నారు. లక్షకు పైగా జనాభా ఉన్నందున పరిపాలన సౌలభ్యంకోసం మంగనూర్‌ను మండలకేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పరశురా ములు, నాగయ్య, ఆశన్న, కృష్ణయ్య రాములు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, జనవరి 21 : మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కొర్పూరి బుచ్చయ్య అనా రోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుం బాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. సానూ భూతి తెలియపర్చారు. గ్రామ బీఆర్ఎస్ తరపున రూ.5వేలు, ఉప్పలట్రస్ట్ ద్వారా తల కొండపల్లి జెడ్పీ టీసీ వెంకటేశ్ రూ.3వేలు చొప్పున నగదు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రమేశ్‌గౌడ్, కరు ణాకర్‌రెడ్డి, కృష్ణయ్య ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కొల్లాపూర్ రూరల్, జనవరి 21 : మండలంలోని సింగోటం ప్రాథమిక పాఠశాలలో ఆర్ఐడీ అల్యూమినీయం సొసైటీ ఆధ్వర్యంలో దినచర్య పుస్తకాలు విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణప్రసాద్, మాధంశ్రావ్య, గీత, సతీశ్ , రాజేశ్వరి, పాల్గొన్నారు.

రేషన్‌కార్డులపై వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

రేషన్‌కార్డుల అవకతవకలపై నిలదీత

కొల్లాపూర్ రూరల్, జనవరి 21 : మండలంలోని ముక్కిడిగుండం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభను కార్యదర్శి బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. సభకు ప్రత్యేకాధికారి వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ యాబ్ పాల్గొని పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీఎం గ్రామ కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ.. గ్రామంలో 2,500 జనాభ కలిగి ఉన్న గ్రామంలో గత ప్రజాపాలనా 500 మంది దరఖాస్తు చేసుకున్నారు. కేవలం 108 రేషన్ కార్డులు మాత్రమే రావడం ఏమిటని ఆయన అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్, మాజీ సర్పంచులు దశరథం, శారద లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలను తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి

పెద్దకొత్తపల్లి, జనవరి 21 : మండలంలోని కల్వకోలు గ్రామంలో ప్రైవేట్ పాఠశాలలను ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాయిచంద్, గాయిత్రి పాఠశాలల్లో రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ఆధార్‌న మోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

విద్యార్థులు క్రీడారంగాల్లో రాణించాలి

వెల్దండ, జనవరి 21 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాల్లోనూ రాణించాలని ఎంఈవో చంద్రుడు, మాజీసర్పంచ్ భూపతిరెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో రిక్రియోషన్ క్లబ్ఆ ధ్వర్యంలో క్లబ్ ఆవర ణలో విద్యార్థులకు మండలస్థాయి కబడ్డీ క్రీడా పోటీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలను ప్రారం భించారు. అనంతరం విజేతలకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వైఎ సిరెడ్డి, అమర్‌యాదవ్, విజేందర్ రెడ్డి, వెంక టేశ్వమ ణిలెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్ ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ చైతన్య

అచ్చం పేట, జనవరి 21 : అచ్